## అధ్యాయము 17

# అరణ్యములో మరిన్ని సంక్షోభాలు

సీనాయి పర్వతము వైపునకు వెళ్లుచున్న ఇశ్రాయేలీయులను ఇంకా రెండు సంక్షోభాలు ఎదుర్కొన్నాయి. 17వ అధ్యాయములో వారు నీళ్లు లేనివారిగా ఉన్నారు మరియు అమాలేకీయులచే దాడి చేయబడ్డారు.

రెఫీదీము అనే స్థలమునకు వచ్చువరకు ఇశ్రాయేలీయులు తమ ప్రయాణమును కొనసాగించారు. అక్కడ వారికీ నీళ్లు లభ్యం కాలేదు. మునుపటి వలే, వారు సణిగారు, దాహముతో వారిని చంపుటకు మోషే వారిని అక్కడకు నడిపించాడు అని ఆయనను నిందించారు (17:1-3). మోషే తిరిగి ఏమి చేయాలి మరియు వ్యతిరేకిస్తున్న ఆ ప్రజలు ఆయనను రాళ్లతో కొట్టుటకు సిద్ధముగా ఉన్నారు అని చెప్పి యెహోవాకు మొఱ్ఱ పెట్టాడు (17:4). దేవుడు ఆయనతో మాట్లాడుతూ ఆ ప్రజలను దాటి వెళ్లి, మునుపు ఐగుప్తులో ప్రయోగించిన కఱ్ఱను చేతపట్టుకొని, హోరేబులో ఉన్న ఆ బండను కొట్టి తద్వారా నీళ్లు "బయలుదేరు"నట్లు చేయుమని దేవుడు మోషేకు ఆదేశించాడు (17:5, 6). దేవుని ఆజ్ఞలను మోషే అనుసరించాడు, మరియు ఆ బండ నుండి నీళ్లు ఉబికాయి. ప్రజల యొక్క గొణుగుడు ప్రవర్తనను ప్రతిబింబించునట్లుగా మోషే ఆ స్థలమునకు మాస్సా మరియు మెరీబాగా పేరు మార్చాడు (17:7).

రెఫీదీము వద్ద అమాలేకీయులు ఇశ్రాయేలీయులపై దాడి చేసినప్పుడు మరొక సంక్షోభం వచ్చింది (17:8). ఇశ్రాయేలు సేనకు అధిపతిగా మోషే యెహోషువను ఉంచాడు. అప్పుడు, అహరోను మరియు హూరులతో కూడి, మోషే ఆ యుద్ధభూమి ముఖంగా ఉన్న ఒక కొండపైకెక్కాడు (17:9, 10). ఆయన తన చేతిని పైకి ఎత్తిపట్టుకున్నప్పుడు, యుద్ధము ఇశ్రాయేలువారికి అనుకూలించింది; ఆయన అలసిపోయి తన చేతులను క్రిందికి దించినప్పుడు, అమాలేకీయులు జయించారు (17:11, 12). కాబట్టి అహరోను మరియు హూరులు ఒక రాయి తెచ్చి ఆయనను కూర్చుండబెట్టి ఆయన చేతిని ఎత్తిపట్టుకున్నారు (17:12), మరియు ఇశ్రాయేలీయులు ఆ యుద్ధాన్ని జయించారు (17:13).

ఇశ్రాయేలీయులు నిరంతరము అమాలేకీయులతో యుద్ధములో పాల్గొంటారు అని దేవుడు చెప్పాడు మరియు ఈ విషయమును పుస్తకములో లిఖించవలసినదిగా ఆదేశించాడు; అమాలేకీయుల యొక్క జ్ఞాపకమును సమూలంగా దేవుడు నాశనము చేస్తాడు అని ఇశ్రాయేలు ప్రజలు చెప్పబడ్డారు (17:14). ఇశ్రాయేలు యొక్క జయ సూచకగా మోషే అక్కడ ఒక స్మారకమును నిలువబెట్టాడు (17:15, 16).

# రెఫీదీము దగ్గర, బండ నుండి నీళ్లు వచ్చుట (17:1-7)

**[1]తరువాత ఇశ్రాయేలీయుల సర్వసమాజము యెహోవా మాట చొప్పున తమ ప్రయాణములలో సీను అరణ్యమునుండి ప్రయాణమైపోయి రెఫీదీములో దిగిరి ప్రజలు తమకు త్రాగ నీళ్లులేనందున [2]మోషేతో వాదించుచు - త్రాగుటకు మాకు నీళ్లిమ్మని అడుగగా మోషే - మీరు నాతో వాదింపనేల, యెహోవాను శోధింపనేల అని వారితో చెప్పెను. [3]అక్కడ ప్రజలు నీళ్లులేక దప్పిగొని మోషేమీద సణుగుచు - ఇదెందుకు? మమ్మును మా పిల్లలను మా పశువులను దప్పిచేత చంపుటకు ఐగుప్తులో నుండి ఇక్కడికి తీసికొని వచ్చితిరనిరి. [4]అప్పుడు మోషే యెహోవాకు మొఱపెట్టుచు - ఈ ప్రజలను నేనేమి చేయుదును? కొంతసేపటికి నన్ను రాళ్లతో కొట్టి చంపుదు రనెను. [5]అందుకు యెహోవా - నీవు ఇశ్రాయేలీయుల పెద్దలలో కొందరిని తీసికొని ప్రజలకు ముందుగా పొమ్ము; నీవు నదిని కొట్టిన నీ కఱ్ఱను చేత పట్టుకొని పొమ్ము [6]ఇదిగో అక్కడ హోరేబులోని బండమీద నేను నీకు ఎదురుగా నిలిచెదను; నీవు ఆ బండను కొట్టగా ప్రజలు త్రాగుటకు దానిలోనుండి నీళ్లు బయలుదేరునని మోషేతో సెలవియ్యగా మోషే ఇశ్రాయేలీయుల పెద్దల కన్నుల యెదుట అట్లు చేసెను. [7]అప్పుడు ఇశ్రాయేలీయులు చేసిన వాదమును బట్టియు యెహోవా మన మధ్య ఉన్నాడో లేడో అని వారు యెహోవాను శోధించుటను బట్టియు అతడు ఆ చోటికి మస్సా అనియు మెరీబా అనియు పేర్లు పెట్టెను.**

**వచనము 1.** ఐగుప్తునుండి సీనాయి పర్వతమునకు చేసిన ప్రయాణము **దశల** వారీగా సాగింది, ఎందుకంటే ఇశ్రాయేలీయులు అనేక ప్రదేశములలో ఆగారు. దేవుడు వారి ఆహార కొరతను తీర్చిన **సీను అరణ్యమును విడిచిన పిమ్మట**, ఇశ్రాయేలీయులు **రెఫీదీము**నకు సాగారు. సుస్పష్టంగా, రెఫీదీము అనునది సీనాయి పర్వతమునుండి అంత దూరము కాదు, ఎందుకంటే అది "హోరేబు"నకు సమీపంలో ఉంది (17:6). హోరేబు మరియు సీనాయి అనే పేరులు ఇశ్రాయేలీయులు ధర్మశాస్త్రమును అందుకున్న ఆ ప్రదేశమును ప్రస్తావించునప్పుడు మారిమారి ప్రయోగించబడిన పేరులు. రెఫీదీము యొక్క ప్రదేశమును గూర్చి వ్యాఖ్యాతలు ఏక నిర్ణయములో లేరు.[1]

రెఫీదీములో ఇశ్రాయేలీయులు **నీటిని** కనుగొనలేకపోయారు. ఆ ప్రదేశమునకు ఒక సెలయేరులాంటి రూపము ఉన్నది, కాని ప్రజలు అక్కడకు వచ్చినప్పుడు అక్కడ ఉన్న బావులన్నియు ఎండిపోయి ఉన్నవి అని ప్రజలు తెలిసికొన్నప్పుడు వారు నిరుత్సాహపడిపోయారు.

**వచనములు 2, 3.** అది ఇవ్వగలదు అని వాగ్దానము చేసిన దానిని రెఫీదీము ఇచ్చుటకు విఫలము కాగా, ఇశ్రాయేలీయుల యొక్క చిరాకు, కోపము మరియు భయము పూర్తిగా అర్థమయ్యేవిధంగానే ఉన్నాయి, అయినను క్షమించరాని భావాలు ఇవన్నియు. మిగతా అన్ని సంక్షోభములకు స్పందించినట్లుగానే వారు ఈ సంక్షోభమునకు కూడా స్పందించారు. ఐగుప్తులోని తమ యిండ్లను విడిచినది మొదలుకొని నాలుగవ సారి, వారు **మోషేతో సణిగిరి**.[2]

మోషే మొదటిగా ప్రజలకు కొంత అర్థమయ్యే విధంగా చెప్పుటకు ప్రయత్నించాడు, తద్వారా తమ స్వభావాన్ని మార్చుకోమని కోరాడు. వారు మోషేకు వ్యతిరేకముగా పోరాడడమే కాకుండా, వారు **యెహోవాను కూడా శోదిస్తున్నారు** - ఇది చాలా ప్రమాదకరమైన విషయం.

ప్రజలు సర్దుపరచబడలేక పోయారు. **వారు మోషేకు వ్యతిరేకంగా సణిగారు**, మునుపు వారు చేసినట్లుగానే (16:3) **ఐగుప్తు** నుండి విడిపించి కేవలము **చంపుటకు** మాత్రమే వారిని అరణ్యములోనికి నడిపించితివా అని వారు మోషేను నిందించారు.

**వచనము 4.** మునుపటి ఫిర్యాదులన్నిటికంటే కూడా ఈ ప్రస్తుత గొణుగుడు వలన చాలా బాధపడిపోయిన **మోషే** ఈ విషయాన్ని దేవుని దగ్గరకు తీసుకొనివెళ్లాడు. **ఆయన యెహోవాకు మొఱ్ఱపెట్టాడు**, తాను **ఏమి** చేయాలి అని దేవుణ్ణి అడిగాడు. **ఆ ప్రజలు** ఎంతగా విసిగిపోయారు అంటే ఆయనను **రాళ్లతో కొట్టి చంపునంత**గా వారు కోపించారు అని ఆయన భావించాడు.

**వచనము 5.** ఆ ప్రజలు త్రాగుటకు నీళ్లు దయచేసినది **దేవుడే** అని వారు ఎరుగునట్లు ఒక ప్రణాళికతో **యెహోవా** స్పందించాడు. ఈ సందర్భమును గూర్చిన ప్రతి విషయము కూడా ఆ సందేశమును స్పష్టపరచుటకే రూపించబడింది. మోషే **ఇశ్రాయేలీయుల పెద్దలలో కొందరిని తీసికొని ప్రజలకు ముందుగా** వెళ్లవలసియున్నాడు. ఇతర మాటలలో చెప్పాలంటే, నీళ్లను ఉబికింపజేయడం అనేది ఒక బహిరంగ సంఘటన; దాని ప్రాముఖ్యతను ఎవరు కూడా కోల్పోకూడదు. ఈ అద్భుతము అనునది రహస్యమందు చేయబడవలసినది కాదు; ఏమి జరిగినదో తరువాత నివేదించుటకు గాను దీనికి నమ్మదగిన సాక్ష్యులు (పెద్దలు) ఉండవలసి ఉంది.

ఈ వేడుక కొరకు, మోషే తాను ఐగుప్తులో అద్భుతములు చేయుటకు ఉపయోగించిన **కర్రను** [తన] **చేత పట్టుకొని** పోవలెను. ఈ కర్రతో నైలును ముట్టుట ద్వారా, నీటిని రక్తముగా మార్చు మొదటి తెగులును ఆతడు ఆరంభించాడు (7:17, 20). ఈ కర్ర ద్వారా దేవుడు అద్భుతాలు చేశాడు, కాబట్టి ఆ కర్రతో మోషేను చూసిన ప్రజలు దేవుడు మరిన్ని అద్భుతాలు చేస్తాడని ఆశించవచ్చు.

**వచనము 6. అక్కడ హోరేబులోని బండమీద** [అతని] **ఎదుట నిలిచెదనని** దేవుడు మోషేకు చెప్పాడు. ఒక విధంగా, బండ చీల్చబడినప్పుడు దేవుడు స్వయంగా అక్కడ ఉన్నాడు. పగటి వేళ గుడారమును ఆవరించిన ఆయన సన్నిధి అను మేఘము ఆ సమయంలో బండ యొద్దకు కదిలియుండవచ్చు.[3] అయితే దేవుడు తన సన్నిధిని వారు ఎరుగునట్లు చేశాడు, యెహోవా అక్కడ ఉన్నాడని ప్రజలకు తెలుసు; మోషే తన సొంత శక్తితో నీటిని పుట్టించుటలేదు.

ఇక్కడ "హోరేబు" యొక్క ప్రస్తావన సమస్యాత్మకంగా ఉంది, ఎందుకంటే సీనాయి పర్వతమునకు ప్రయాణించుటకు ఇశ్రాయేలీయులు రెఫీదీమును విడిచి వెళ్లవలసియుంది అని 19:2 సూచిస్తుంది. ఈ రెండు కథనముల మధ్య ఉన్న బేధమును సవరించుటకు హోరేబు ఒక పర్వత శిఖర ప్రాంతమును సూచిస్తుంది అని ఊహించుట మాత్రమే ఉత్తమమైన మార్గముగా ఉంది. ఇశ్రాయేలీయులు అక్కడికి వచ్చియుండవచ్చు కాని ధర్మశాస్త్రమును పొందు స్థలమునకు వెళ్లుటకు ఇంకా కొంత

దూరం ఉండియుండవచ్చు.

మోషేను ఆ **బండను కొట్టమని** సూచిస్తూ, **ప్రజలు త్రాగుటకు** దానిలో నుండి నీళ్లు బయలుదేరునని దేవుడు వాగ్దానము చేశాడు. నీటి కొరకు త్రవ్వుటను గూర్చి లేక దాగియున్న సెలయేరును కనుగొనుటను గూర్చి వాక్యభాగము ఏమి చెప్పుట లేదు. నీరు వచ్చిన విధానం, వారి దాహమును దేవుడే తీర్చాడను నిర్ధారణను ఇశ్రాయేలీయులకు కల్పించింది. తరువాత, వారు ఒక గారడీవాని యుక్తి ద్వారా మోసగించబడలేదని వారికి అర్థమవుతుంది; వారు దేవుని యొక్క మరొక అద్భుతమును చూశారు. ఈ బండ గుడారముల నుండి కొంత దూరముగా ఉండియుంటుందని, కొన్ని మైళ్ల దురములో ఉండియుంటుందని Wilbur Fields సుచిస్తున్నాడు. ఆయన కీర్త. 78:15, 16 చూపిస్తున్నాడు: ". . . బండలో నుండి ఆయన నీటికాలువలు రప్పించెను. నదులవలె నీళ్లు ప్రవహింపజేసెను." [4] పౌలు ఈ సన్నివేశమును గూర్చి 1 కొరింథీ. 10:4లో మాట్లాడుతూ, నీరు ఉబికించిన బండ క్రీస్తే అని చెబుతున్నాడు.

కథ ఈ ప్రోత్సాహకరమైన మాటలతో ముగుస్తుంది: **మోషే అట్లు చేసెను**. కనీసం ఇశ్రాయేలీయులలో ఒకడు యెహోవాకు విధేయత చూపాడు. మోషే బండను కొట్టాడు, నీరు ప్రవహించాయి, ప్రజలు త్రాగిరి మరియు జరిగినదంతటికీ **పెద్దలు** సాక్ష్యమైయున్నారు.

**వచనము 7.** వాక్యభాగము అదనపు వ్రాతను కలిగియుంది: మోషే ఆ స్థలమునకు **మస్సా** (అర్థం "పరీక్ష") మరియు **మెరిబా** (అర్థం "వాదము") అని పేరు పెట్టెను ఎందుకంటే అక్కడ ఇశ్రాయేలీయుల అనుభవం వలన. ఈ స్థలము వద్ద ఇశ్రాయేలీయులు **వాదమాడి యెహోవాను శోధించారు. యెహోవా మన మధ్య ఉన్నాడా?** అని ఎవరైనా మాటలతో చెప్పారో లేదో గాని నీరు లేకపోవడం వలన వారు సణుగుటను బట్టి వారు సందేహించారని తెలుస్తుంది. వారు ఒకవేళ యెహోవయందు నమ్మికయుంచితే, ఆయన వారి అవసరతలను తీరుస్తాడా అని వారు ప్రశ్నించేవారుకారు. దేవునిని సందేహించడం మరియు ప్రశ్నించడమంటే ఆయనను "శోధించడమే."

ఆ స్థలము "మస్సా" మరియు "మెరీబా"గా పిలువబడిందను సత్యము మరింత చర్చను సృష్టించింది.[5] అరణ్య ప్రయాణం చివరిలో కాదేషులో ఇలాటి సంఘటనే జరిగిన పిమ్మట, వాక్యభాగం "మెరీబా జలములు" అని చెప్తుంది (సంఖ్యా. 20:13). చాలమంది ఉదార వ్యాఖ్యాతలు ఈ విధంగా చెప్తున్నారు నిర్గమ. 17 మరియు సంఖ్యా. 20లో ఉన్న రెండు వేరువేరు కథనములు ఒకే సంఘటనకు సంబంధించినవి.[6] లేకపోతే, స్థలములకు అదే పేరు ఎలా ఇవ్వబడుతుంది? ఈ విధమైన ఆలోచనకుప్రతిస్పందనగా R. Alan Cole ఈ విధంగా వ్రాసాడు, "ఒకవేళ నిజంగా అదే సంఘటన రెండు మార్లు జరిగితే, అదే పేరు రెండు మార్లు ఎందుకు ఉపయోగించారో అనడానికి వివరణ లేదు."[7]

బైబిల్ కథనములు వ్రాయబడిన విధంగానే వాటిని అంగీకరిస్తే, రెండు సంఘటనలు కూడా రెండు వేరు వేరు విషయాల గురించి తెలియజేస్తున్నాయని

ముగించడమే. ఒకే సంఘటనకు చెందిన రెండు కథనములు అను ఆలోచనను అసాధ్యపరుస్తూ, వివరణలు భిన్నంగా ఉన్నాయి. అవి వివిధ ప్రదేశాల్లో మరియు వివిధ సమయాల్లో జరిగాయి. అదనంగా, ఫలితాలు కూడా భిన్నంగా ఉన్నాయి, ఎందుకంటే రెండవ సంఘటన తరువాత దేవుడు మోషేను బట్టి అసంతృప్తి చెందాడు. మిగిలియున్న వాక్యభాగాల్లో కథలు ప్రత్యేక కథనాలుగా జ్ఞాపకముంచుకొనబడ్డాయి.[8]

## రెఫీధీము యొద్ద, అమాలేకీయులపై యుద్ధము (17:8-16)

### జయమియ్యబడింది (17:8-13)

**8తరువాత అమాలేకీయులు వచ్చి రేఫీదీములో ఇశ్రాయేలీయులతో యుద్ధముచేయగా 9మోషే యెహోషువతో - మనకొరకు మనుష్యులను ఏర్పరచి వారిని తీసికొని బయలువెళ్లి అమాలేకీయులతో యుద్ధముచేయుము; రేపు నేను దేవుని కఱ్ఱను చేతపట్టుకొని ఆ కొండ శిఖరముమీద నిలిచెదననెను. 10యెహోషువ మోషే తనతో చెప్పినట్లు చేసి అమాలేకీయులతో యుద్ధమాడెను; మోషే అహరోను, హూరు అనువారు ఆ కొండ శిఖర మెక్కిరి. 11మోషే తన చెయ్యి పైకెత్తినప్పుడు ఇశ్రాయేలీయులు గెలిచిరి; మోషే తన చెయ్యి దింపినప్పుడు అమాలేకీయులు గెలిచిరి. 12మోషే చేతులు బరువెక్కగా వారు ఒక రాయి తీసికొని వచ్చి అతడు దానిమీద కూర్చుండుటకై దానివేసిరి. అహరోను హూరులు ఒకడు ఈ ప్రక్కను ఒకడు ఆ ప్రక్కను అతని చేతులను ఆదుకొనగా అతని చేతులు సూర్యుడు అస్తమించువరకు నిలుకడగా ఉండెను. 13అట్లు యెహోషువ కత్తివాడిచేత అమాలేకు రాజును అతని జనులను గెలిచెను.**

**వచనము 8.** ఈ సమయంలో, మనుష్యుడు వలన కలిగిన సమస్యను ఎదుర్కొన్నారు. **అమాలేకీయులు**, సీనాయి అరణ్యంలో, మరియు కనాను యొక్క దక్షిణ భాగమందు నివసిస్తున్న ప్రజలు, **వచ్చి రేఫీదీములో ఇశ్రాయేలీయులతో యుద్ధము చేసారు.** బహుశా, తరువాత సమయంలో ఎదోమీయులు వారికి ముప్పుగా ఉన్నట్లు ఇశ్రాయేలీయులు వారి భూభాగాలకు మరియు జీవనానికి ముప్పుగా ఉన్నారని వారు తలంచారు (సంఖ్యా. 20:14-21 చూడండి).[9] అయితే, అమాలేకీయుల దాడి వారి సొంత భూభాగమును కాపాడుకొనే ప్రయత్నంగా వివరించబడలేదుగాని ఇశ్రాయేలీయులను దోపిడీ చేయునట్లుగా వివరించబడింది. అందుచేత, "అమాలేకీయుల జ్ఞాపకాలను తుడిచివేస్తున్నానని" దేవుడు ఇశ్రాయేలీయులకు ప్రకటించాడు. ద్వితీ. 25:17-19 ఈ విధంగా వివరిస్తుంది,

> మీరు ఐగుప్తులోనుండి వచ్చుచుండగా మార్గమున అమాలేకీయులు నీకు చేసినదానిని జ్ఞాపకము చేసికొనుము. అతడు దేవునికి భయపడక మార్గమున నీకెదురుగా వచ్చి నీవు ప్రయాసపడి అలసియున్నప్పుడు నీవారిలో నీ వెనుకనున్న బలహీనుల నందరిని హతముచేసెను. కాబట్టి నీవు స్వాధీనపరచుకొనునట్లు నీ దేవుడైన యెహోవా స్వాస్థ్యముగా నీకిచ్చుచున్న దేశములో చుట్టుపట్లనున్న నీ

సమస్త శత్రువులను లేకుండచేసి, నీ దేవుడైన యెహోవా నీకు విశ్రాంతి దయచేసిన తరువాత ఆకాశము క్రింద నుండి అమాలేకీయుల పేరు తుడిచివెయవలెను. ఇది మరచిపోవద్దు.

**వచనము 9.** ఇశ్రాయేలీయుల మధ్య సైనిక దళాన్ని సమకూర్చి అమాలేకీయులపై యుద్ధం చేయడానికి **మోషే యెహోషువకు** బాధ్యత అప్పగించాడు. వివరణ మరియు గుర్తింపు లేకుండా యెహోషువ మొదటిసారి ఈ వివరణలో పేర్కొనబడ్డాడు. స్పష్టంగా, అతని పాఠకులు ఆయనతో సుపరిచితుడిగా ఉంటారని మోషే నమ్మకం. యెహోషువ మోషే యొక్క యువ సహాయకుడు (24:13; 33:11; సంఖ్యా. 11:28) తరువాత ఇశ్రాయేలీయుల నాయకుడిగా మోషే స్థానమును ఆయన తీసుకొన్నాడు (ద్వితీ. 31:3, 7, 23; 34:9). అరణ్య యుద్ధంలో అతని తొలి అనుభవాలు నలభై సంవత్సరాలు తరువాత కనాను విజయం సాధించడానికి ముందే అతనిని సిద్ధపరచింది.

యెహోషువ అమాలేకీయులపై యుద్ధం చేయుచుండగా, మోషే **దేవుని కఱ్ఱను** [తన] **చేతపట్టుకొని ఆ కొండ శిఖరము** మీద నిలిచి యుద్ధమును పర్యావేక్షిస్తాడు. గొప్ప కార్యములను చేయుటకు దేవుడు మోషే చేతిలో ఉన్న "దేవుని కర్ర"ను తరచుగా ఉపయోగించుకొన్నాడు. మోషే కేవలం యుద్ధమును చూడాలని మాత్రమే అనుకోలేదుగాని, ఇశ్రాయేలు ప్రజలను ప్రోత్సహిస్తు ఆ కర్రను ఉపయోగించుట ద్వారా దేవుని సహాయం కోరాలని ఆశించాడు.

**వచనము 10.** తరువాత దినము అమాలేకీయులపై యుద్ధము చేయుటకు **యెహోషువ** తన సైనికులతో వెళ్ళెను. **మోషేతో** కూడా అహరోను, **హూరు అనువారు ఆ కొండ శిఖర మెక్కిరి**. మోషే దూరంగా ఉన్నప్పుడు ప్రాతినిధ్యం వహించడానికి అహరోను ఎలా ఉన్నాడో ఆ విధంగానే హూరు కూడా మోషే సైనికుల్లో ఒకడు (24:14). Josephus ద్వారా నమోదు చేయబడిన ఒక పుస్తకంలో (tradition), హూరు మిర్యాము యొక్క భర్త - కాబట్టి మోషే బావ.[10]

**వచనములు 11-13.** కొండ శిఖరం పిన స్థలములో, బహుశా అతని చేతిలో కఱ్ఱను కలిగి, **మోషే తన చెయ్యి పైకెత్తెను**. ఆయన అలా చేసినప్పుడు, యుద్ధంలో ఇశ్రాయేలీయులు **గెలిచిరి**. చివరికి, **మోషే** అలసి అతని **చేతులను** దించాడు. ఆయన అలా చేసినప్పుడు, అమాలేకీయులు గెలుస్తున్నారు. అందుచేత, ఇశ్రాయేలీయులను గెలిపించుటకు, **అహరోను మరియు హూరు** మోషే కూర్చొనుటకు ఒక **రాయి** తెచ్చి మరియు **అతని చేతులను సూర్యుడు అస్తమించువరకు నిలుకడగా ఉంచెను**. ఆ విధంగా **యెహోషువ** అమాలేకీయుల రాజును గెలచుటతో యుద్ధము ముగిసెను.

మోషే చేతులు పైకెత్తుట జయములో ఎటువంటి పాత్ర వహించెను? Nahum M. Sarna మూడు అవకాశాలను తెలియజేసాడు: (1) మోషే యొక్క చాపబడిన చేతులు ప్రార్థనను లేదా విజ్ఞాపనను సూచిస్తాయి. అయితే, Sarna చెప్పినట్లుగా, "అతని చేతులు దింపినప్పుడు మోషే ప్రార్థన చేయుటను మానివేసెను అని ఆలోచించడం కష్టం." (2) పశ్చిమ ఆసియాలో, చేయి బలమును లేదా అధికారమును సూచిస్తుంది కాబట్టి, పైకెత్తబడిన మోషే చేతులు "ఇశ్రాయేలు సైన్యమునకు దైవిక శక్తిగా" ఉంది.

ఒకవేళ ఈ వివరణ సరియైనదైతే, "అది మాంత్రిక ఆచారం గాని మాంత్రిక నియమాన్నిగాని కలిగిలేదు" అని చెప్పారు. (3) ఒప్పించే విధంగా ఉన్నట్లు Sarna కనుగొన్న మూడవ ఆలోచన ఏంటంటే "ఇశ్రాయేలీయుల సైన్యము యొక్క శక్తిని మరియు ధైర్యమును పెంచడానికి మోషే ధ్వజమును ఎత్తెను." జరిగిన సంఘటనను జ్ఞాపకము చేసికొనుటకు మోషే కట్టిన బలిపీఠమునకు "యెహోవా నిస్సి [లేదా ధ్వజము] అని పేరు పెట్టెనని దానిలో దీని యొక్క రుజువు కనిపిస్తుంది."[11]

మోషే తన చేతులను పైకెత్తడానికిగల ప్రథమ కారణం ఏంటంటే జయము దేవుని శక్తి ద్వారానే తప్ప ఇశ్రాయేలీయుల సైన్య బలము వలన కాదని తెలియజేయుటకు. ఒకవేళ పైకెత్తబడిన చేతులలో మోషే "దేవుని కఱ్ఱను"ను కూడా కలిగియుంటే యుద్ధంలో దేవుడే నిజమైన వీరుడన్న సైతం మరింత స్పష్టంగా కనిపించేది. సైన్యము దానిని చూసినప్పుడు, వారిని ధైర్యముతో నింపి మరియు మరింత గొప్ప నిర్ణయముతో మరియు విశ్వాసంతో పోరాడునట్లు చేసింది, అప్పుడు ఆ కఱ్ఱ "ధ్వజము"గా లేక "నిస్సి"గా మారింది.

## జయము నమోదు చేయబడుట (17:14-16)

**[14]అప్పుడు యెహోవా మోషేతో నిట్లనెను - నేను అమాలేకీయుల పేరు ఆకాశముక్రింద నుండకుండ బొత్తిగా తుడిచివేయుదును గనుక జ్ఞాపకార్థముగా గ్రంథములో దీని వ్రాసి యెహోషువకు వినిపించుము. [15]తరువాత మోషే ఒక బలిపీఠమును కట్టి డానికి యెహోవా నిస్సీ అని పేరు పెట్టి [16]అమాలేకీయులు తమచేతిని యెహోవా సింహాసనమునకు విరోధముగా ఎత్తిరి గనుక యెహోవాకు అమాలేకీయులతో తరతరములవరకు యుద్ధమనెను.**

**వచనము 14.** బైబిల్లో మొదటిగా చెప్పబడినట్లు,[12] **అమాలేకీయులను** బొత్తిగా నాశనము చేసెదను అను మాటలను గ్రంథములో వ్రాయమని **దేవుడు మోషేకు** చెప్పెను. దేవుడు మోషేకు ఇచ్చిన హెచ్చరికలను **యెహోషువకు** వినిపించమని చెప్పడం, యెహోషువ మోషే వారసుడని సూచిస్తుంది.

ఈ సంఘటన తరువాత, అమాలేకీయులను గురించి చెప్పబడిన వాక్య భాగాలు వారిని ఇశ్రాయేలీయుల శత్రువులుగానే సూచిస్తుంది. రెండు సందర్భాలు ప్రత్యేకంగా ముఖ్యమైనవి. (1) సంఖ్యా. 14:39-45లో, పండ్రెండు మంది వేగులవారు చెప్పిన నివేదికను సంబంధించి ఇశ్రాయేలీయులు పాపము చేసి మరియు ఒక తరము వరకు అరణ్యంలోనే తమ జీవితమును గడపాలని శపించబడ్డారు. అయితే, దేశములో ప్రవేశించుటకు ప్రజలు ఎలాగైనా తృష్ణ కలిగియున్నారు. వారు దేవుని సహాయమును లేదా అనుమతి లేకుండా ప్రయత్నించినప్పుడు, వారు "అమాలేకీయుల చేత మరియు కనానీయుల చేత" ఓడించబడ్డారు. (2) 1 సమూ. 15:2లో, సమూయేలు ద్వారా దేవుడు సౌలుకు ఇలా చెప్పాడు "అమాలేకీయులు ఇశ్రాయేలీయులకు చేసినదానిని బట్టి, వారు ఐగుప్తులో నుండి రాగానే అమాలేకీయులు వారికి విరోధులై మార్గమందు వారి మీదికి వచ్చిన దానిని బట్టి నేను వారికి శిక్షింతును." అప్పుడు,

అమాలేకీయులను పూర్తిగా నాశనము చేయుమని సౌలు ఆజ్ఞాపించబడెను, గాని అతడు అలా చేయలేకపోయెను (1 సమూ. 15:3-9).

**వచనములు 15, 16.** అమాలేకీయులపై జయమును జ్ఞాపకము చేసుకొనుటకు, మోషే ఒక బలిపీఠమును కట్టి దానికి యెహోవా నిస్సీ అని పేరు పెట్టెను. దేవుని ప్రజల జీవితములలో జరిగిన గొప్ప సంఘటనలను జ్ఞాపకం చేసుకొనుటకు ఇశ్రాయేలీయులు తరచుగా స్మారక చిహ్నమును లేదా బలిపీఠమును లేదా రాళ్లను కూర్చుటను చేసేవారు (యెహో. 4:1-7 చూడండి). స్పష్టంగా, బలిపీఠమును కట్టిన సందర్భంలో, యెహోవా చెప్పినదానిని మోషే పునరావృతం చేసెను: అతడు అమాలేకీయులతో తరతరముల వరకు యుద్ధమనెను.

## అన్వయము

### దేవుని శోధించుట (17:2, 7)

ఇశ్రాయేలీయులు "మోషేతో వాదించుచు" మరియు "మోషేపై సణుగుచూ" ఉండగా (17:2, 3), వారు నిజముగా దేవునే పరీక్షిస్తున్నారు (17:2, 7). ఆయన వారి మధ్య అసలు ఉన్నాడా అనే సందేహమును వ్యక్తపరుస్తూ దేవుని శోధించారు. మన పరిస్థితులను బట్టి గొణుగుచూ, సణుగుచూ ఉన్నప్పుడు, మనము దేవుని శోధించుట లేదా? ఆయన అసలు నిజంగా "మన మధ్యన" ఉన్నాడా అని సందేహిస్తున్నామా? ఆయన చాలా దూరంగా ఉన్నాడు మరియు మన సమస్యలను అస్సలు పట్టించుకోవడం లేదు అనేవిధంగా మనము ప్రవర్తిస్తున్నామా? ఇశ్రాయేలీయులు శోధించినట్లుగా మనము దేవుని "శోధించక" ఉందాము.

### ఒకరి చేతులు ఒకరు పట్టుకోవడం (17:8-16)

అహరోను మరియు హూరు మోషే యొక్క చేతిని ఎత్తిపట్టుకున్నారు, మరియు ఇశ్రాయేలీయులు అమాలేకీయులపై యుద్ధాన్ని జయించారు. మనకు ఇది ఒక చక్కని మాదిరి. ప్రోత్సహించువానిని అహరోను హూరులు ఇంకా ప్రోత్సహించారు! క్రైస్తవులుగా ఈలాటి సందర్భాలే మన జీవితాలలో కూడా వస్తాయి. మనము ఆత్మీయమైన పోరాటములో ఉన్నాము (ఎఫెసీ. 6:10-13). ఈ యుద్ధములో జయమును పొందుటకుగాను మనకు దైవికమైన సహాయము మరియు ఇతరుల నుండి ప్రోత్సాహము అవసరము. కాబట్టి, మనము ప్రోత్సాహాన్ని మనము ఇవ్వాలి అలాగే మనము కూడా ప్రోత్సాహాన్ని పొందుకోవాలి (హెబ్రీ. 3:12, 13; 10:19-25).

ఏకముగా కూడి ఆరాధించుటకుగాను మనము ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలి ఎందుకంటే మనము ప్రోత్సాహమును పొందుకునేది ఇటువంటి కూడికలలోనే. మన చుట్టూ ఎక్కడ చూసినా ఆత్మీయమైన ఆపదలు ఉన్నాయి. మన యొక్క నిత్యత్వమును నిరుత్సాహము అనునది ప్రభావితము చేయగలదు గనుక, మన తోటి క్రైస్తవులతో కూడా కలిసి కూడుకోవడం అనేది చాలా ప్రాముఖ్యం. సంఘములో

జీవితము లేకుండా క్రీస్తులో జీవితము ఉండదు.

పరిశుద్ధాత్మ అను సహాయకుని ద్వారా (యోహా. 14:1-9, 16) దేవుడు మనలను ప్రోత్సహిస్తుంటాడు. "సహాయకుడు" అనే మాట అను παράκλητος (*paraklētos*) గ్రీకు పదం నుండి వస్తుంది, దీనికి "న్యాయవాది, సహాయకుడు, ప్రోత్సహించువాడు" అని అర్థము. మనము ఒకనినొకరము ప్రోత్సహించుకొందము. దినము వెంబడి దినము మనము జీవిస్తుండగా ఒకరి హస్తమును ఒకరు పట్టుకొని నడచుదము.

## మోషే చేతిని పట్టుకొని ఉండుట (17:12)

గొప్ప గొప్ప వ్యక్తులకు సహాయపడు వారి సహాయమును సూచించుటకు అహరోను హూరులు మోషే చేతులు ఎత్తిపట్టుకోవడం ఒక మాదిరిగా మారింది. సహోదరులదరు కూడుకొని ఉన్న సమాజములలో ఒక సువార్తీకుడు వచ్చి అనర్గళంగా చాలా సేపు దేవుని వాక్యమును బోధించవచ్చును గాని, తన ప్రయాణముల కొరకు ఏర్పాట్లు చేసి తన కాలక్రమమును రూపించుటకు మరొక వ్యక్తి యొక్క సహాయము అవసరమౌతుంది. ఒక సమాజములో ఒక బోధకుడు గొప్ప కార్యములనే చేస్తాడు, కానీ ఆయనకు కార్యదర్శిగా ఉంటూ కొంతమంది ఆయనకు సహాయపడుతుంటారు. ఒక రచయిత చాలా ప్రఖ్యాతి గడిస్తాడు, కాని తన రచనలను చదివి వ్యాకరణాన్ని మెరుగుదిద్దడం ద్వారా ఇతరులు ఆయనకు సహాయపడతారు. ప్రసంగీకుడు, బోధకుడు, లేదా ఒక రచయిత చాల ప్రశంశలు పొందుతారు, కాని తమ పనులను చేయుటకు తమ సహాయకులు వారికి సహాయపడతారు. ఒకవేళ మనము గొప్ప నాయకులము కాకపోయినట్లయితే, ఎవరైతే గొప్ప నాయకులగా ఉన్నారో వారి చేతులు ఎత్తిపట్టుకొనుటలో మనం ముందు ఉందాము. మనమీలాగు చేసినట్లయితే, మన కార్యములు ఇతరులు గుర్తించక పోయినప్పటికీ, మనము దేవునిచే ఆశీర్వదించబడతాము.

## దేవుడే "ద్వేషాన్ని పెట్టుకొని" ఉంటే (17:14-16)

దేవుడు అమాలేకుపై ద్వేషాన్ని పెట్టుకున్నాడు అని 17:14-16 వచనములు సూచిస్తున్నాయి. వారు సమూలంగా నాశనం చేయబడునంత వరకు కూడా దేవుడు వారిపై తన పగను పట్టుకొని ఉంటాడు. ఇది చాలా వింతగా అనిపించవచ్చు, ప్రత్యేకంగా ద్వేషాన్ని ఉంచుకొనకూడదు అని దేవుడు మనకు ఆజ్ఞాపిస్తున్న నేపథ్యంలో (లేవీయ. 19:18; కొలస్సి. 3:13). మోషే దినములలో దేవుడు అమాలేకుతో ఎలా ఉన్నదో మరియు వారి వలే ఈ రోజులలో ఉన్న అనేకులకు దేవుడు అమాలేకీయుల పట్ల కలిగి ఉన్న వైఖరి ఏమేమి నేర్పిస్తుందో మనము కొంత చూద్దాము.

*దేవుడు అమాలేకుతో ఎలా ప్రవర్తించాడు?* నిర్గమ. 17వ అధ్యాయంలో ఇశ్రాయేలు ప్రజలు ఐగుప్తు నుండి విడిపింపబడ్డారు. సీనాయి పర్వతమునకు వారు వెళ్లు మార్గములో అరణ్యములో వారు ప్రయాణించారు, అక్కడే వారు దేవుని యొక్క

ధర్మశాస్త్రాన్ని పొందుకున్నారు. వారి మార్గంలో వారు అనేకమైన కష్టములను ఎదుర్కొన్నందున వారు దేవునిపై సణిగారు, కాని వారి వలన అవసరత (15వ అధ్యాయము), ఆహార అవసరత (16వ అధ్యాయము)లను దేవుడు తీర్చాడు. వారు అప్పుడు "తమకు త్రాగ నీళ్లు లేని" రెఫీదీము అను ప్రాంతమునకు వచ్చారు (17:1). మరలా, వారు దేవునిపై సణగగా దేవుడు కృపతో స్పందించాడు, ఈ సారి వారికి బండలో నుండి నీళ్లను ప్రసాదించాడు.

ఆ తరువాతనే మన పాఠ్యభాగమునకు గల నేపథ్యము వస్తుంది. అమాలేకీయుల ఇశ్రాయేలు ప్రజలపై దాడి చేశాడు. అమాలేకీయులపై యుద్ధము చేయుటకుగాను ఒక బలగాన్ని ఏర్పరచవలసినదిగా యెహోషువను నియమిస్తూ మోషే స్పందించాడు. తరువాతి దినమున, యెహోషువ తన మనుష్యులను పొలములోనికి నడిపించగా, హూరులతో కూడా వెళ్లి, దగ్గరలో ఉన్న ఒక కొండపై నిలిచాడు. ఇరు సైన్యములు యుద్ధములో నిమగ్నమై యుండగా, మోషే తన చేతిని పైకి ఎత్తి పట్టుకున్నాడు. మోషే అహరోను ఆయన తన చేతిని పైకి ఎత్తి పట్టుకున్నంతసేపు కూడా ఇశ్రాయేలు తన శత్రువుపై జయించింది. క్రమేపీ ఆయన అలసిపోయి తన చేతిని దించాడు. "మోషే తన చెయ్యి దింపినప్పుడు, అమాలేకీయులు గెలిచిరి" (17:11). ఆయన కూర్చుండుటకు గాను ఒక పెద్ద రాతిని అహరోను హూరులు తెచ్చిరి, మరియు వారు సూర్యుడు అస్తమించు వరకు కూడా పైకి ఎత్తి పట్టుకొనుట ద్వారా "ఆయన చేతులను ఆదుకొన్నారు." "యెహోషువ కత్తి వాడిచేత అమాలేకీయులు రాజును అతని జనులను గెలిచెను" అని మనము చదువుతాము (17:12, 13). అటు తరువాత, "అమాలేకీయులతో తరతరముల వరకు యుద్ధము" యెహోవా జరిగించునట్లుగా "అమాలేకీయుల యొక్క జ్ఞాపకమును బొత్తిగా తుడిచివేయుదును" అని దేవుడు వెల్లడి ప్రకటించాడు (17:14-16).

నిరంతర శిక్ష మరియు సమూల నాశనముతో దేవుడు అమాలేకును ఎందుకు బెదిరించాడో మనము ఒకవేళ ఆశ్చర్యపోతుంటే, ఈ `ప్రశ్నకు జవాబు ద్వితీ. 25:17-19లో, మోషే అమాలేకీయులను గూర్చి మాట్లాడుతూ "అతడు దేవునికి భయపడక మార్గమున నీ కెదురుగా వచ్చి నీవు ప్రయాసపడి అలసియున్నప్పుడు నీ వారిలో నీ వెనుకనున్న బలహీనులనందరిని హతముచేసెను" (ద్వితీ. 25:18) అని వ్రాసినప్పుడు తెలుస్తుంది. అమాలేకీయులు తమ స్వదేశము కొరకు పోరాడుటలేదు. అరణ్యములో వచ్చే బందిపోటుల్లాగా, దేవుడు ఏర్పాటుచేసుకొనిన వారిలోని బలహీనులపై, అంటే బొత్తిగా "ప్రయాసపడి అలసిపోయి" ఉన్నవారిపై విరుచుకుపడుతున్నారు. కాబట్టి వారు దేవుని యొక్క ఉగ్రతకు న్యాయంగానే పాత్రులు!

దేవుడు అమాలేకుతో యుద్ధము చేస్తూనే వచ్చాడు. తరువాత, పండ్రెండ్రుగురు వేగు వారిచ్చిన నివేదిక నేపథ్యంలో అమాలేకీయులు పాపము చేసిన తరువాత, ఇశ్రాయేలీయులు దేవుని ఆజ్ఞలకు విరోధంగా తమంతట తామే వాగ్దాన దేశమునకు వెళ్లుటకు పూనుకున్నారు. ఆ సందర్భములో వారు "అమాలేకీయులతోను మరియు కనానీయులతోను" ఒడింపబడిరి (సంఖ్యా. 14:45). అయినప్పటికీ,

పంచగ్రంథములలోని ఇతర వాక్యభాగములు అమాలేకీయుల యొక్క సమూల నాశనాన్ని ముందుగా ప్రకటించి (సంఖ్యా. 24:20) మరియు "ఆకాశము క్రింద అమాలేకీయుల యొక్క పేరు వినబడకుండా" వారిని ఇశ్రాయేలు నాశనము చేయవలెనని కోరాయి (ద్వితీ. 25:17-19). అమాలేకీయులను సమూలంగా నాశనము చేసే పని సౌలునకు అప్పగింపబడినది అని మొదటి సమూ. గ్రంథము 15వ అధ్యాయము తెలుపుతుంది. దేవుని ఆజ్ఞలకు సౌలు పూర్తిగా విధేయుడు కాలేదు, కాబట్టి దావీదు కూడా అమాలేకీయులతో యుద్ధము చేయవలసిన అవసరత వచ్చింది (1 సమూ. 27:8; 30). వారు క్రమంగా హిజ్కియా యేలుబడి కాలములో సంపూర్ణంగా హతము చేయబడ్డారు (1 దిన. 4:41-43).

*దేవుడు అమాలేకీయుల విషయములో చేసినట్లు అసలు ఎందుకు చేశాడు?* దేవుడు అమాలేకుపై ద్వేషాన్ని కలిగిఉన్న చరిత్ర అసలు "ఎందుకు" అనే ప్రశ్నకు సమాధానం ఇచ్చుటలేదు. వందల సంవత్సరముల కొద్దీ దేవుడు తమ పితరులు చేసిన పాపముల నిమిత్తము ఎందుకు అమాలేకీయులపై ఆ ద్వేషాన్ని ఉంచుకున్నాడు?

దేవుడు చేస్తున్నవాటిని ఎందుకు చేస్తాడో అనే విషయాలకు మనకు ఖచ్చితమైన సమాధానము లేదు. ఆయన చేయునది సరియైనది ఎందుకంటే ఆయన దేవుడు, కాని ఆ కారణములను మనతో పంచుకొంటే తప్ప ఆ కారణములను మనము ఖచ్చితముగా తెలుసుకోలేము. అయినప్పటికీ కూడా, మనము ఇక్కడ మూడు పరిశీలనలను చేయగలము: (1) "మూడు నాలుగు తరములవరకుతండ్రుల దోషమును కుమారుల మీదికిని కుమారుల కుమారుల మీదికిని రప్పించును" (34:7) అని దేవుడు పలికినప్పుడు ఆయన ఏమి ఆలోచించాడో అమాలేకీయుల సంతానముపై దేవుడు శాశ్వతముగా ఉంచిన శిక్ష ఉదాహరిస్తుంది. (2) నిర్గమ. 17లో అమాలేకీయులు ఇశ్రాయేలు ప్రజలపై దాడి చేయుటద్వారా చేసిన పాపమే దీనికి కారణం కాకపోవచ్చు. తమ పొరుగువారిపై ఇష్టమొచ్చినట్లు విరుచుకుపడ్డ యుద్ధవాంఛ కలిగిన గోత్రముగా, వారు నాశన పాత్రులు. (3) తక్కువలో తక్కువ చెప్పాలంటే, తన ప్రజలు అన్యాక్రాంతంగా చూడబడుతున్నారు అంటే దేవుడు దానిని అంత తేలికగా తీసుకొనేవాడు కాదు (ఇతర పాతనిబంధన వాక్యభాగములు తెలుపుతున్నట్లుగా) అని అమాలేకుయులపై దేవునికున్న నిత్యద్వేషము ఉదాహరిస్తుంది. ఇశ్రాయేలుపై దాడిచేయడమంటే దేవునిపై దాడిచేసినట్లే. కాబట్టి ఇశ్రాయేలుపై దాడి చేసినవారు త్వరగా కాని ఆలస్యముగా కాని నాశనము పొందుతారు.

*నేటి కాలములో దేవుడు ద్వేషములను పెట్టుకుంటాడా?* కొన్ని దేశములను సమూల నాశనము పొందునట్లు దేవుడు శపించాడా? తన సొంత దేశముగా చెప్పుకొనే ఒక భౌతికమైన దేశము దేవునికి ఇకను లేదు. ఆయన దేశముల యొక్క గమనాన్ని నిర్ణయిస్తాడు మరియు వాటి వాటి క్రూరత్వమును బట్టి ఒక దేశమును నాశనమునకు తెచ్చుటకు నిర్ణయిస్తాడు. కాని, ఒకవేళ అలా చేస్తే, ఆ నిర్ణయాన్ని మానవులతో పంచుకోడు. ఆయన ఏమి చేస్తున్నాడు మరియు ఎందుకు అలా చేస్తున్నాడు అనే

వాటికి ఖచ్చిత సమాధానం మనకు తెలియదు, కానీ ఈ లోకములో దేవుడు తన కార్యములను జరిగిస్తున్నాడు అని మాత్రం తెలుసుకొనగలం. తన వాక్యములో మనకు చెప్పిన విషయములను బట్టి, దేవుడు పంపే వినాశనమును బట్టి రెండు సత్యములపై ఆధారపడవచ్చు.

*తన ప్రజలను హింసించే వారిని దేవుడు నాశనము చేస్తాడు.* ఈ సత్యాన్ని ప్రకటన గ్రంథము చాలా స్పష్టంగా చెప్తుంది, 2 థెస్స. 1:6-9లో చెప్పినట్లుగానే. తన ప్రజలకు వ్యతిరేకంగా పనిచేయువారిపై దేవుడు "ద్వేషాన్ని ఉంచుకుంటాడు." మన సహాయము లేకుండానే తన ప్రజల యొక్క విరోధులు ఆయన నాశనము చేస్తాడు. సంఘమైన మనము దేవుని ప్రజలముగా క్రీస్తు విరోధులను సంహరించుటకు ఆయుధములను పట్టుకొనవలసిన అవసరము లేదు. దేవుడు తానే ఆ పనిని చేస్తాడు.

*పశ్చాత్తాప పడని పాపులను దేవుడు ఆఖరుగా నాశనము చేస్తాడు.* దేవుడు మన పాపములను జ్ఞాపకము చేసుకుంటాడు మరియు వాటిని బట్టి మనలను శిక్షిస్తాడు. మనము పాప స్థితిలో ఉన్నంత సేపు కూడా, దేవుడు మనకు విరోధముగా "ద్వేషాన్ని పెంచుకుంటాడు." ఆయన అలా చేస్తూనే ఉంటే, నిత్యత్వపు అగ్నిలో మనము ఆఖరుగా నాశనము చేయబడతాము.

ఆగండి! ఒక శుభవార్త ఉంది! క్రీస్తు యొక్క రక్తము ద్వారా, మనము క్షమింపబడగలము. క్రీస్తును విశ్వసించుట ద్వారా, మన పాపములను బట్టి పశ్చాత్తాప పడుటద్వారా, మరియు పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుట ద్వారా క్రీస్తు వైపునకు మనము తిరిగినప్పుడు, దేవుడు మనలను క్షమిస్తాడు. హెబ్రీ. 8:12లో, "నేను వారి దోషముల విషయమై దయగలిగి వారి పాపములను ఇకు ఎన్నడును జ్ఞాపకము చేసికొనను"చెప్పబడినట్లుగాఅప్పుడు మనము ఆదరణను పొందుతాము.

## స్మారకము యొక్క విలువ (17:15, 16)

గొప్ప గొప్ప సంగతులు జరిగిన తరువాత, ఏమి జరిగినదో అనే విషయాన్ని జ్ఞాపకము చేసుకొను నిమిత్తము దేవుని ప్రజలు తరచూ స్మారక స్థూపములను నిలిపారు. దేవుడే ఈ స్మారకములను (పస్కా మరియు ప్రభువు భోజనము) తమ విమోచనలను తన ప్రజలు జ్ఞాపకము చేసుకొనునట్లు ఇచ్చాడు. వ్యక్తులుగ, కుటుంబములుగా, మరియు సమాజములుగా, బహుశ మన జీవితములలో చోటుచేసుకున్న గొప్ప గొప్ప సంఘటనల స్మృత్యర్థమై "స్మారకము"లను మనము నిర్మించాలి. మనము ముందుకు కదిలి వెళ్లలేనంతగా పూర్వపు విషయములను మనము జ్ఞాపకము ఉంచుకొన కూడదు గాని, దేవుడు మనకు చేసిన కార్యములను మన తరువాతి తరముల వారికి తెలుపుటకు ఈ "స్మారకము"లు మనకు దోహదపడతాయి.

సూచనలు

[1]రెఫీదీము యొక్క సాధ్యపడు ప్రదేశములను గూర్చి S. R. Driver, *The Book of Exodus*, The Cambridge Bible for Schools and Colleges (Cambridge: University Press, 1953), 155-56; R. Alan Cole, *Exodus: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 133-34; and Ronald F. Youngblood, *Exodus*, Everyman's Bible Commentary (Chicago: Moody Bible Institute, 1983), 85 పుస్తకములలో చర్చించబడింది. [2]ఇశ్రాయేలీయులు ఇంకను ఐగుప్తులోనే ఉండగా, ఐగుప్తును విడచి వెళ్లుటకు ఐగుప్తీయులు నిరాకరించి దానికి బదులుగా తమ శ్రమను రెట్టింపు చేసినప్పుడు (5:21) ఇశ్రాయేలీయులు మోషేకు ఫిర్యాదు చేశారు. ఐగుప్తును విడచిన తరువాత, ఫరో సైన్యమునకు మరియు సముద్రమునకు మధ్య వారు చిక్కుకొనబడినప్పుడు (14:11, 12) వారు మరలా ఫిర్యాదు చేశారు. మారా వద్ద చేదు నీటిని బట్టి సణిగారు (15:23, 24) మరియు సీను అరణ్యములో వారికి ఆహారము లేనందున కూడా వారు సణిగారు (16:2, 3). వారు సణిగిన ప్రతిసారి కూడా వారు ఒకే విషయమును చెప్తూ వచ్చారు. [3]Walter C. Kaiser, Jr., "Exodus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers* (Grand Rapids, Mich.: Zondervan, 1990), 407. [4]Wilbur Fields, *Exploring Exodus*, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1976), 365. [5]See Cole, 133-34. [6]ఉదాహరణకు, Martin Noth, *Exodus*, trans. J. S. Bowden, The Old Testament Library (Philadelphia: Westminster Press, 1962), 140 చూడండి. [7]Cole, 134. [8]బండను కొట్టి నీళ్లను రప్పించిన మొదటి అద్భుతము చాలా సాధారణ భాషలో చెప్పబడింది (ద్వితీ. 8:15; 33:8; కీర్త. 78:15, 16, 20; 95:8; 105:41; 114:8; యెష. 48:21). సంఖ్యాకాండములో ఉన్న సంఘటన అధిక వివరములతో ఇవ్వబడింది (సంఖ్యా. 20:24; 27:14; ద్వితీ. 32:51; 33:8; కీర్త. 106:32). [9]Driver, 158. [10]Josephus *Antiquities* 3.2.4.

[11]Nahum M. Sarna, *Exploring Exodus: The Origins of Biblical Israel* (New York: Schocken Books, 1996), 122-23. [12]Ibid., 123.